


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- బోధను గ్రహించి **బోధకుణ్ణి** వదిలేయాలి.

  చెప్పినవాడు 'మాయం' కావడమే, చెప్పిన బోధ **సఫలం** అయినట్లు లెక్క.

- లెక్కలేని **పాఠాలకు** - భూమి ఒక పాఠశాల.

  తామరాకుపై నీటిబొట్టు వలె వ్యవహరించడం - **ఉత్తీర్ణత**.

- మన్ను విడిచి **కుండకు** ఉనికి లేదు.,

  తనను విడిచి **దేనికి** ఉనికి లేదు.

- వేదాంతం వలన నష్టం ఏమిటంటే -- '**లాభం ఉంది**' అనుకోవడం.

  వేదాంతం వలన లాభం ఏమిటంటే --'**నష్టం లేదు**' అని తెలియడమే.

- మనం ఎప్పుడూ ఉండేది చీకటిలోనే. (**మాయలోనే**)

  ఆ సత్యాన్ని గుర్తిస్తే అదే అసలైన **శివరాత్రి**.

- ఆయా సందర్భాన్ని అనుసరించి "**ఆత్మయే**" --

  'ఈశ్వరుడు-జీవుడు-జగత్తు' లుగా **రూపాంతరం** చెందుతుంది.

- 'అసలు' అందేది అంతర్ మౌనంలోనే. (**ధ్యానంలోనే**)

  తలంపు, మాటలలోకి వచ్చేసరికి అది **భంగమవుతుంది**.